# తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే



సమావేశంలో మాట్లాడుతున్న దేవని కుమార్‌మాదిగ

- కాంగ్రెస్‌లో రేవంత్ టికెట్ల వ్యాపారం
- తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవనికుమార్‌మాదిగ

కొల్లాపూర్, అక్టోబర్ 17 : ప్రతిపక్షాలు బీఆర్ఎస్ పార్టీపై ఎవ్వరెన్నీ దుష్ప్రచారాలు, ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవపట్టించినా వారి మదిలో కారుగుర్తు ఒక్కటే ఉందని. దీంతో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు దేవనికుమార్‌మాదిగ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు చారకొండ కృష్ణ, చారకొండరాము, పి.అంజితో కలిసి మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవ్వరెన్నీ జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నా యకత్వంలోని పదేండ్ల కాలంలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తె లంగాణలో సబ్బండవర్గాల అభ్యున్నతి కో సం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని గడపంటూ లేదన్నారు. ప్రతి ఇంటిలోనూ అర్హులైన ప్రతిఒక్కరూ లబ్ధిపొందారని, వా రి గుండెల్లో గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాం గ్రెస్‌లో పారాచూట్ నాయకులకు రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకొని పెద్దవ్యాపారం చేస్తున్నారని ఇంతకాలం ఆ పార్టీలో ఇది వరకున్న పీసీసీ అధ్యక్షులకు తట్టని వ్యాపారం రేవంత్‌కు వచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. భూములు, డబ్బులు తీసుకొని టికెట్లు అమ్ముకుంటే నీవు ఏమి మొహం పెట్టుకొని జనం వద్దకు వచ్చి ఓట్లను అడుగుతావని రేవంత్‌ను ఆయన ప్రశ్నించారు. టికెట్లు అమ్ముకోవడంలో రేవంత్ దిట్ట అని ఎద్దేవా చేశారు. పీసీసీ అధ్యక్షుడి బాధ్యతల నుంచి తప్పించి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నందున ఆయా రాష్ట్రాలకు టికెట్ల వ్యాపారం బాధ్యతలను అప్పగిస్తే కాంగ్రెస్‌కు సంచుల కొద్ది డబ్బులు తీసుకొస్తారని ఆయన ఆ పార్టీ నాయకులకు సూచించారు. సర్వేల పేరుతో డబ్బులు దండుకొని పార్టీ పటిష్టత కోసం బలంగా పనిచేసిన నాయకులను కాదని, పారాచూట్ నాయకులకు టికెట్లు అమ్ముకొని రేవంత్ తీవ్ర అన్యాయం చేయడాన్ని ఖండించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పగటికలలు కంటున్నారని, డిసెంబర్ 9న ఎల్‌బీ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి ముహూర్తం పెట్టుకొని పైశాచిక ఆనందమేనని ఆయన విమర్శించారు. కుట్రలు, కుతంత్రాలు చేసిన ఎన్నికల్లో కారు స్పీడ్‌ను అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. కొల్లాపూర్‌లో రెండోసారిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. జూపల్లి శాశ్వతంగా రాజకీయ విశ్రాంతి తీసుకోవడం కూడా ఖాయమని స్పష్టం చేశారు.

### కార్యకర్తలు గెలుపునకు కృషి

పాన్‌గల్,అక్టోబర్17 : రాష్ట్రంలో రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాముయాదవ్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి దేశానికే తలమానికంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని, మళ్లీ బీరం రెండోసారి ఎమ్మెల్యేగా గెలువబోతున్నారన్నారు. నిరంతరం నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలు బాగోగులు చూసుకుంటూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ సంక్షేమపథకాలు అమలుతీరును ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి దీపక్ కుమార్

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17 : మండలంలోని సాతాపూర్, కల్వకోల్, నారాయణపల్లి, పెద్దకొత్తపల్లి, పెద్దకార్పాముల తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాల్లో ఫ్యాన్లు విద్యుత్, ఫర్నీచర్, టాయిలెట్, తాగునీటి సమస్యలు లేకుండా ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ యూసుఫ్‌అలీ, ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్సై రాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17 : మండలంలోని మారేడుమాన్‌దిన్నె గ్రామానికి చెందిన దస్తగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపించిన రూ.15వేలు ఆర్థిక సాయాన్ని సర్పంచ్ సునీత శ్రీకృష్ణాచారి అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య తదితరులు ఉన్నారు.

### వ్యక్తి అదృశ్యం

పాన్‌గల్, అక్టోబర్ 17 : మండలకేంద్రానికి చెందిన ప్యాట శాంతయ్య సోమవారం నుంచి కనపడడంలేదని, అచూకి తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై వేణు మంగళవారం ప్రకటనలో తెలిపారు. అదృశ్యమైన వ్యక్తికి సుమారు వయస్సు 65ఏండ్లు ఎత్తు 6.5 మీటర్లు, కోలమొఖం, ఎరుపురంగులో ఉంటారని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

## ప్రగతి చక్రం పురస్కారం అందుకున్న డ్రైవరు



అఖిల్‌పాషాను సన్మానిస్తున్న డిపో మేనేజర్ బాలసరస్వతి

కొల్లాపూర్, అక్టోబర్ 17 : 25 ఏండ్లుగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదం చేయకుండా విధులు నిర్వహించిన డ్రైవర్ అఖిల్‌పాషాను మంగళవారం ఆర్టీసీ బస్‌డిపోలో ఇన్‌చార్జి డిపో మేనేజరు బాలసరస్వతి, ప్రభుత్వ డాక్టర్ భరత్‌కుమార్ శాలువాకప్పి కప్పి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అలాగే డిపోలో కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు ఆదర్శ ఉద్యోగులుగా అవార్డులను అందుకున్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడుతూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. మేనేజర్ బాలసరస్వతి మాట్లాడుతూ సజ్జనార్ నిర్ధేశించిన 100 రోజుల చాలెంజ్ ప్రోగ్రాం దిగ్విజయం చేయాల్సిన బాధ్యత ప్రతిఉద్యోగిపై ఉందన్నారు. అలాగే సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆదర్శ ఉద్యోగుల అవార్డులను వారు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఫార్మసిస్ట్ వెంకటస్వామి పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు..



జటప్రోల్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

పెంట్లవెల్లి, అక్టోబర్ 17 : మండల కేంద్రంలోని జటప్రోల్ గ్రామ సమీపంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద ద్విచక్ర వాహనాలతోపాటు ఆటో, కారు, ఆర్టీసీ బస్సులతో పాటు, ఇతర వాహనాలను స్థానిక ఎస్సై బండారిసురేశ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ సిబ్బంది ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పై అధికారుల ఆదేశాల మేరకు అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల కోడ్ నింబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. తనిఖీలో పోలీస్‌సిబ్బంది కురుమయ్య, మూర్తి, విష్ణు, అరవింద్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

# పూజలందుకుంటున్న దుర్గామాత

కొల్లాపూర్, అక్టోబర్ 17 : దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు మంగళవారం దుర్గాదేవీ అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వరిదేల శమీవృక్ష అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అన్నపూర్ణాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భాగంగా గజలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని ఎల్లూరు, నార్లాపూర్, సింగవట్నం గ్రామాల్లోనూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో అర్చకుల వేదమంత్రోచ్ఛారణలతో అమ్మవారు పూలజందుకున్నాయి.

### అన్నపూర్ణ దేవీగా దుర్గామాత

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17 : దేవీ నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని ముష్టిపల్లి, పెద్దకొత్తపల్లి, పెద్దకారుపాముల సాతాపూర్ తదితర గ్రామాల్లో దుర్గామాత దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడోరోజు దుర్గామాత అన్నపూర్ణాదేవీగా దర్శనం ఇచ్చింది. దీంతో వేదపండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ్, రాజశేఖర్, కిషోర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### పాన్‌గల్‌లో..

పాన్‌గల్,అక్టోబర్17 : దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కేతేపల్లి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అన్నపూర్ణదేవీగా అలంకరణలో దర్శమిచ్చారు. ఆలయాల్లో మహిళలు కుంకుమార్చన, తీర్థప్రసాదం తదితర పూజాకార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో వీరన్నశెట్టి, రాంబాబు శెట్టి, వెంకటేశ్వర్‌శెట్టి, శ్రీనివాసులుశెట్టి, మాణిక్యంశెట్టి, మహిళలు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : జటప్రోల్‌లో గాయత్రీదేవీగా..



పెద్దకొత్తపల్లి : ముష్టిపల్లిలో



పాన్‌గల్ : కేతేపల్లిలో ..



కొల్లాపూర్ వరిదేలలో అన్నపూర్ణాదేవీ అలంకరణలో..

### పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, అక్టోబర్17 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. రోజుకో రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మండలంలోని జటప్రోల్‌లో మూడోరోజు మంగళవారం అమ్మవారు గాయత్రీదేవీగా అలంకరించారు. దేవీ అష్టోత్తరాలతో పూజాకార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



కొల్లాపూర్ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో గజలక్ష్మిగా

## ఎస్‌బీఐఏ టీఎంనుఏ ర్పాటు చేయాలి

పాన్‌గల్, అక్టోబర్ 17 : మండలంలోని కేతేపల్లిలో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకులో ఏటీఎంను ఏర్పాటు చేయాలని సింగిల్‌విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశ్, మౌలాలి, సామాజిక కార్యకర్త రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతేపల్లితో పాటు పరిసర 10 గ్రామాల ప్రజలు ఏటీఎం సౌకర్యం లేకపోవడంతో డబ్బులకోసం వనపర్తికి 23 కిలోమీటర్ల వరకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రజల సౌకర్యరీత్యా కేతేపల్లిలో ఎస్‌బీఐ ఏటీఎంను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంగోపాల్, నాగార్జున, రాముడు పాల్గొన్నారు.